క్లుప్తంగా

రామన్నగూడెం వాసికి డాక్టరేట్



బెంగళూరు విశ్వవిద్యాలయంలో డాక్టరేట్ పట్టా అందుకుంటున్న పూల్‌సింగ్

తుంగతుర్తి: తుంగతుర్తి మండలం రామన్నగూడెం తండాకు చెందిన గుగులోతు జెమ్లా, సత్తెమ్మ దంపతుల కుమారుడు పూల్‌సింగ్ బెంగళూరు విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. బెంగళూరు విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డీకే ప్రభాకర్ పర్యవేక్షణలో తెలంగాణ గిరిజన ఉద్యమాలు–సాహిత్యం అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఆయనకు డాక్టరేట్ లభించింది. శనివారం విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖ అధ్యక్షురాలు కె. ఆశాజ్యోతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డీకే ప్రభాకర్ చేతులమీదుగా పూల్‌సింగ్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు.

పెంపుడు జంతువులకు టీకాలు వేయించాలి

తుంగతుర్తి : పెంపుడు జంతువులకు తప్పనిసరిగా యాంటీ రేబిస్ టీకాలు వేయించాలని వెటర్నరీ ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్ రవి ప్రసాద్ అన్నారు. ఆదివారం ప్రపంచ జోనోసిస్ డే సందర్భంగా మండల కేంద్రంలో పెంపుడు జంతువులకు యాంటీ రేబిస్ టీకాలను వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ జొనాసిస్ డే సందర్భంగా 26 పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలను వేశామని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ నరేష్, గోపాలమిత్ర శ్రీనివాసరెడ్డి, విజయ్, బుచ్చిబాబు పెంపుడు యజమానులు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ప్రొఫెసర్ రమేష్ మృతి



రమేష్ (ఫైల్)

అర్వపల్లి : మండల పరిధిలోని పర్సాయపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ పందిరి ఎర్రనర్సయ్య కుమారుడు, ప్రొఫెసర్ పందిరి రమేష్ అలియాస్ పీవై రమేష్ (50) ఆదివారం గుండెపోటుతో హైదరాబాద్‌లో మృతి చెందారు. అతడు హైదరాబాద్‌లోని జేబీఆర్ఈసీ ఇంజనీరింగ్ కళాశాలలో కొంతకాలంగా ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. అలాగే గ్రామ మన ఊరు – మన పల్లె వాట్సప్ గ్రూప్‌ను ఏర్పాటు చేసి గ్రామాభివృద్ధితో పాటు పేదలకు అనేక సేవలు అందిస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. సోమవారం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబీకులు తెలిపారు. రమేష్ మృతికి కళాశాల యాజమాన్యంతో పాటు వివిధ పార్టీల నాయకులు సంతాపం తెలిపారు.

బకాయిలు విడుదల చేయాలి

నూతనకల్ : పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ డివిజన్ నాయకుడు పిడమర్తి భరత్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచినప్పటికీ రూ.8వేల కోట్ల బకాయిలను విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆయన వెంట పీడీఎస్‌యూ నాయకులు మణి, క్రాంతి, మహేష్, రవి, రాజు, నవీన్ తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థిక సహాయం అందజేస్తున్న మణిమాల

నాగారం : మండల కేంద్రానికి చెందిన బొబ్బలి ఐలయ్య, నాగారం బంగ్లా గ్రామానికి చెందిన బంధారపు మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా మాజీ వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల ఆదివారం మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుండగాని అంబయ్య, మాజీ ఎంపీపీ కూరం మణివెంకన్న, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలుక సైదులు, చిప్పలపల్లి చిరంజీవి, రాములు, సోమయ్య, భద్రయ్య, సత్తయ్య, వెంకన్న, మల్లేష్, అంజి, ఎల్లయ్య, లింగమల్లు, జలాల్, లాలు, పండు, మురళి, మధు తదితరులు పాల్గొన్నారు.

వానరాలతో అవస్థలు

ఆత్మకూర్(ఎస్) : మండలంలోని పలు గ్రామాల్లో కోతులు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. ఇళ్లలోకి ప్రవేశించి కూరగాయలు, ఇతర ఆహారపదార్థాలను ఎత్తుకెళ్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. గుంపులు గుంపులుగా ఇండ్లలోకి ప్రవేశించి అందిన కాడికి ఎత్తుకొని పోతున్నాయని, వెళ్లగొట్టడానికి ప్రయత్నిస్తే దాడి చేస్తున్నాయని, ఎన్ని ప్రయత్నాలు చేసినా కోతుల బెడద నుండి తప్పించుకునే పరిస్థితి లేదని వాపోతున్నారు. ప్రభుత్వం కోతల బెడద నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని మండల వాసులు కోరుతున్నారు.

ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు



శత కలశార్చన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు



తామర పువ్వుల అలంకరణలో శ్రీ ఎర కేశ్వరస్వామి

తాళ్లగడ్డ (సూర్యాపేట) : పట్టణంలోని పలు వైష్ణవ దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆదివారం తొలి ఏకాదశి సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో తొలి ఏకాదశి వేడుకలు ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణు గోపాలాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హిందువుల తొలి పండుగ కావడంతో ఈ తొలి ఏకాదశి రోజున తెల్లవారుజామున శ్రీ స్వామివారికి ప్రత్యేక పంచామృత తిరుమంజనం, అభిషేకం, ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పోలీసులు, వికాస తరంగిణి, ఆండాళ్ గోష్ఠి మహిళా భక్తబృందం, గోవింద మాల భక్తబృందం సభ్యులు భక్తులకు ఇబ్బందులు కలగకుండా సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, ఆలయ అర్చక బృందం, కార్య నిర్వహణాధికారి శ్రీనివాసరెడ్డి, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఆలయాలకు పోటెత్తిన భక్తులు

అర్వపల్లి : తొలి ఏకాదశి వేడుకలను అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయం, తిమ్మాపురం సూర్యక్షేత్రంతోపాటు వివిధ గ్రామాల ఆలయాల్లో ప్రజలు వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భక్తులతో ఆయా ఆలయాలు పోటెత్తాయి. ఈ సందర్భంగా ఆలయాల్లో స్నపన తిరుమంజన విశేషఆరాధన పూజలు, నక్షత్ర హారతి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాద, అన్నప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమంలో అర్వపల్లి దేవస్థాన చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, అర్చకులు రాంబాబుఅయ్యంగార్, రామకృష్ణ చక్రవర్తి, పవన్‌కుమార్, నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

సంతోషిమాత దేవాలయంలో..

తాళ్లగడ్డ (సూర్యాపేట) : పట్టణంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో తొలి ఏకాదశి సందర్భంగా ఘనంగా పూజలు నిర్వహించారు. దేవాలయంలో వేంచేసి ఉన్న శ్రీ సత్య సాంబశివ స్వామివారికి దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషి మాత దేవాలయం అధ్యక్షులు నూక వెంకటేశం గుప్త, ప్రధాన కార్యదర్శి బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, కోశాధికారి రామమూర్తి, సోమయ్య , బజ్జూరి శ్రీనివాస్, మహంకాళి ఉపేందర్, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో తొలి ఏకాదశి పూజలు

తాళ్లగడ్డ (సూర్యాపేట) : తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి ఆలయాలు భక్తులతో రద్దీగా మారాయి. శ్రీ మహాదేవ నామేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం తెల్లవారుజాము నుంచే భక్తులు స్వామివార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. తొలి ఏకాదశి సందర్భంగా శత కలశార్చన అభిషేకం కార్యక్రమం నిర్వహించారు. శ్రీ ఎరకేశ్వర స్వామికి పంచామృతాలతో రుద్రాభిషేకం, తామర పువ్వులతో ప్రత్యేక అలంకరణ చేశారు. శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం లో అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్ర సాదాలు అందజేశారు.

తుంగతుర్తిలో..

తుంగతుర్తి : మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో తొలి ఏకాదశి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు కాటూరి రామాచార్యులు ఆధ్వర్యంలో దేవతామూర్తులకు అభిషేకం, అర్చన, పుష్పాలంకరణ, తదితర పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎనగందుల సంజీవ, భక్తులు పాలవరపు సంతోష్, తల్లాడ కేదారి, మహిళా భక్తులు పాల్గొన్నారు.



రామాలయంలో పూజలు చేస్తున్న మహిళా భక్తులు

రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీలు ఉద్యమించాలి



అభివాదం చేస్తున్న బీసీ నాయకులు

తాళ్లగడ్డ (సూర్యాపేట) : రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీలు ఉద్యమించాలని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేష్ అన్నారు. ఆదివారం పట్టణంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీసీ జిల్లా నాయకులు, ముఖ్యకార్యకర్తలతో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. సామాజిక న్యాయసాధన కోసం సమానత్వం కోసం బీసీ రాజ్యాధికార సమితి కృషి చేస్తుందన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయకపోతే బీసీ సమాజం తీవ్రమైన పోరాటానికి సిద్ధమవుతుందని తెలిపారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్లు అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, లేకుంటే రాష్ట్రంలో బీసీ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు గండి వీరేందర్‌గౌడ్, రాచర్ల రాములు, సట్ల ప్రభాకర్, చలమల నర్సింహులు, సాయికిరణ్, రవి, భిక్షం, సత్యనారాయణ, గోపాలకృష్ణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభను అడ్డుకుంటాం



నాగారంలో మాట్లాడుతున్న మొల్కపురి శ్రీకాంత్‌గౌడ్

నాగారం : రాష్ట్రంలో తాటి చెట్లపై నుంచి పడి మరణించిన గీతా కార్మిక కుటుంబాలకు నెలరోజుల్లో రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి మాట ఇచ్చి ఏడాది గడిచినా నేటికీ ఇవ్వలేదని దీనికి నిరసనగా గౌడ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 14న తిరుమలగిరిలో నిర్వహించే సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభను అడ్డుకుంటామని తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొల్కపురి శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాటి చెట్లపై నుంచి పడి మరణించిన గీతా కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందాల్సిన రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా నేటి ఇవ్వలేదన్నారు. తిరుమలగిరి మండల కేంద్రంలో జూలై 14న జరిగే రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఐదు లక్షల ఇవ్వాలని ఇవ్వని ఎడల పెద్ద ఎత్తున సీఎం రేవంత్ రెడ్డి సభను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మొగలగాని అనిల్‌కుమార్ గౌడ్, మండల అధ్యక్షుడు అనంతుల సత్తయ్యగౌడ్, గౌడ సంఘం నాయకులు పులుసు హుస్సేన్, పులుసు శివగౌడ్, జలగం సాయిగౌడ్, అనంతుల సోమేష్ గౌడ్, జక్కి అనిల్‌గౌడ్, లింగాల మహేష్, నాతి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

జీఓను రద్దు చేయాలి

సూర్యాపేట : కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ దుకాణాలు, స్థాపనల చట్టం, 1988లోని సెక్షన్ 16,17కి సవరణ చేస్తూ 8గంటల పనిదినాన్ని 10గంటలకు పెంచుతూ జులై 5న జీఓ 282 విడుదల చేసి, 10గంటల పనిదినాన్ని చట్టబద్ధం చేయడం కేంద్ర ప్రభుత్వం తెచ్చే లేబర్‌కోడ్‌లకు మద్దతు ఇవ్వడమేనని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన ఈజీఓ పెట్టుబడిదారులు, కార్పొరేట్ల సంస్థల ప్రయోజనాలు, లాభాల కోసమే ఉద్దేశించబడిందన్నారు. కార్మికులు తీవ్ర శ్రమదోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ జీఓ రద్దు చేయాలని జిల్లా వ్యాప్తంగా నేడు మండల, పారిశ్రామిక ప్రాంతాలలో జిల్లా కార్మిక శాఖ కార్యాలయం వద్ద ప్రభుత్వం జారీ చేసిన జీఓ ప్రతులను దహనం చేసి నిరసనలు తెలపాలన్నారు.

ముమ్మరంగా రోడ్డు మరమ్మతు పనులు



రోడ్డుపై గుంతలలో మట్టిపోయిస్తున్న రీచ్ అధికారులు



ట్రాక్టర్లలో మట్టి తరలింపు

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండలం తుంగగూడెం సమీపంలోని మూసీనదిలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్‌లో సాండ్ ట్యాక్సీ విధానం పునరుద్ధరణకు రోడ్డు మరమ్మతు పనులు ముమ్మరంగా చేస్తున్నారు. కొంతకాలంగా మూసీ నది రీచ్ నుంచి ప్రభుత్వం సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాలకు మన ఇసుక మన వాహనం ద్వారా తక్కువ ధరకు ఇసుక సరఫరా చేస్తోంది. అయితే ఈ నది నుంచి నాగారం వరకు 5 కిలోమీటర్ల పొడవునా రహదారి పూర్తిగా దెబ్బతిని గుంతలు ఏర్పడి ట్రాక్టర్ల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. ఈ విషయాన్ని ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో స్థానిక తహసీల్దార్ బి.శ్రీకాంత్ కలెక్టర్‌కు సమస్యను తెలియజేసి తాత్కాలికంగా రోడ్డు మరమ్మతు పనులు చేయిస్తున్నారు. ట్రాక్టర్ల ద్వారా మట్టిని తీసుకెళ్లి గుంతల్లో పోయించి పూడ్చిస్తున్నారు. రెండు రోజుల్లో మరమ్మతు పనులు పూర్తి చేసి సాండ్ ట్యాక్సీ విధానాన్ని పునరుద్ధరించనున్నట్లు రీచ్ అధికారులు అశోక్, ఆగేష్ తెలిపారు.

బాబు జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు కృషిచేయాలి



కార్యక్రమంలో పాల్గొన్న దళిత నాయకులు



పసునూర్‌లో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

తాళ్లగడ్డ (సూర్యాపేట) : బాబు జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తల్లమల్ల హుసేన్ అన్నారు. ఆదివారం పట్టణంలోని జమ్మిగడ్డలో బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారికి భారత రాజ్యాంగం సంక్షిప్త పుస్తకం బహూకరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సమన్వయకర్త చింతలపాటి చిన్న శ్రీరాములు, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు యాతాకుల రాజన్న, రిటైర్డ్ ఉపాధ్యాయులు డాక్టర్ వల్లపట్ల దయానంద్, టీఎస్టీఓ జిల్లా నాయకులు దున్న శ్యామ్, డాక్టర్ గోపి పాల్గొన్నారు.

దళిత చిహ్నం బాబు జగ్జీవన్‌రామ్

సూర్యాపేట : అంటరాని వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం బాబు జగ్జీవన్‌రామ్ అని ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ శంకర్, మాజీ జెడ్పీటీసీ జీడి భిక్షంలు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద గల బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఆయన 39వ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతలపాటి చిన శ్రీరాములు మాదిగ, ఎర్ర వీరస్వామి, యాతాకుల రాజయ్య, దయానంద్, మేడి కృష్ణ, ఉద్యోగులు సీహెచ్ రాములు, మల్లేష్, గోపి, రవి, నాగేందర్, భాస్కర్, ఇందిర, నిర్మల, శ్రీదేవి, మహబూబా, ఉప్పలయ్య, మల్సూర్ రావు, నాగరాజు, రవి వర్మ పాల్గొన్నారు.


జగ్జీవన్‌రామ్‌కు నివాళి..

తుంగతుర్తి : మండల కేంద్రంలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, తడకమళ్ల రవికుమార్, గోపగాని రమేష్, గొప్పగాని శ్రీనివాస్, బొంకూరి మల్లేష్, బొజ్జ సాయికిరణ్, మల్లికార్జున్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


తుంగతుర్తి : మండలంలోని గొట్టిపర్తి గ్రామంలో ఆదివారం డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న మాట్లాడారు. కార్యక్రమంలో చింతకుంట్ల అంబేద్కర్, ఆటో యూనియన్ సభ్యులు కృష్ణ, పాలడుగు వెంకన్న, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి

నాగారం : మండలంలోని పసునూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ఉపప్రధాని, భారతరత్న బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. యువత జగ్జీవన్‌రామ్‌ను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మల్లేపాక సుధాకర్, మల్లేపాక దుర్గయ్య, శ్రీరాములు, పత్తేపురం వీరయ్య, ఎల్లయ్య, పంది శ్రీనివాస్, గోవర్ధన్, పవన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తి : జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

శ్యామ్ ప్రసాద్‌ముఖర్జీకి ఘన నివాళులు



నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



మొక్కలు నాటుతున్న బీజేపీ నాయకులు

తాళ్లగడ్డ (సూర్యాపేట) : దేశంలో ఒకే రాజ్యాంగం ఉండాలని కోరుకున్న మహనీయుడు, జాతీయవాది, దేశ ఉజ్వల భవితకు పాటుపడిన మహానేత, భారతీయ జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకుడు శ్యామ్ ప్రసాద్‌ముఖర్జీ అని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆర్టికల్ 370కి వ్యతిరేకంగా పోరాడి చనిపోయారని, నరేంద్రమోదీ పాలనలో ఆర్టికల్ 370 రద్దు చేసి వారి ఆశయాలను సాధించుకున్నామన్నారు. కార్యక్రమంలో పార్లమెంటు కో కన్వీనర్ మన్మథరెడ్డి, సీనియర్ నాయకులు కుంట్ల రామకృష్ణారెడ్డి, చలమల్ల నరసింహ, తీకుల సాయిరెడ్డి, గజ్జెల వెంకటరెడ్డి, దండం మురళీధర్‌రెడ్డి, బండపల్లి పాండు రంగాచారి, దోసకాయల ఫణినాయుడు, పృథ్వీగౌడ్, దాసరి వెంకన్న, రవివర్మారెడ్డి, గుడిసె వెంకన్న, పరశురాం, రాంచంద్రయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి విద్యార్థుల ఎంపిక



సిహెచ్.ఈశ్వర్



ఆర్.లిఖిత



ఎ.సాయి మాధురి ఎ.జ్యోతి డి.రోహిత్

ఎం.మోహన్ చంద్ వి.హరిని పి.సౌజన్య

తాళ్లగడ్డ (సూర్యాపేట) : ఇటీవల విడుదలైన బాసర ఐఐఐటీ 2025 ప్రవేశ ఫలితాల్లో సూర్యాపేట మండలం ఇమాంపేట మోడల్ స్కూల్ విద్యార్థులు ఎనిమిది మంది ఎంపికైనట్లు ప్రిన్సిపల్ బీసు రమేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన వారిలో సీహెచ్.ఈశ్వర్, ఎ.సాయిమాధురి, ఎ.జ్యోతి, డి.రోహిత్, ఎం.మోహన్ చంద్, వి.హరిని, పి.సౌజన్య, ఆర్.లిఖితలు ఉన్నారు. ఎంపికైన విద్యార్థులకు, సహకరించిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత

అర్వపల్లి: ధ్యానంతో మానసిక ప్రశాంతత కలుగుతుందని సూర్యాపేట హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ సెంటర్ ఇన్‌చార్జి ఎం. వెంకటరంగారావు పేర్కొన్నారు. ఆదివారం అర్వపల్లిలోని ధ్యాన శిక్షణ కేంద్రంలో హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ, శ్రీరామచంద్రమిషన్ ఆధ్వర్యంలో ఉచిత యోగా, ధ్యాన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఆదివారం ఈ కేంద్రంలో ఉచిత శిక్షణ ఉంటుందని స్థానికులతోపాటు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రశిక్షకుడు పాలవెల్లి రమేష్, అభ్యాసకులు వనం రమేష్, మేకల సత్యనారాయణ, డాక్టర్ వీరయ్య, మేకల ఉమారాణి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ

నాగారం : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల–9న చేపట్టిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టీయూసీఐ)జిల్లా కమిటీ సభ్యులు మామిడి సుధాకర్ కోరారు. ఆదివారం మండల పరిధిలోని పసునూర్ గ్రామంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ నాయకులు ఎరసాని అంజయ్య, మల్లెపాక దుర్గయ్య, మల్లెపాక సత్తయ్య, మల్లెపాక గణేష్, మల్లెపాక శ్రీరాములు, నారాల ఎల్లయ్య, మల్లెపాక సుధాకర్, ఇరుగు శంకర్, చిత్తలూరి కర్నయ్య, నరాల వెంకులు తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: ఈనెల 9న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు కోరారు. ఆదివారం పెన్‌పహాడ్ మండల పరిధిలోని పొట్లపహాడ్, మాచారం గ్రామాల్లో ఉపాధి హామీ కార్మికులతో కలిసి వారు సమ్మె కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. మోదీ ప్రభుత్వం పదేళ్ల పాలనలో కార్పొరేట్లకు అనుకూలంగా చట్టాలను అమలు చేస్తోందన్నారు. అందులో భాగంగానే పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు ఎల్లమ్మ, సైదమ్మ, జానీ, పద్మ, వెంకటమ్మ, శైలజ, కవిత పాల్గొన్నారు.

సమ్మెను విజయవంతం చేయాలి

నూతనకల్: ఈ నెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేసోజు మధు కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఆయన వెంట ఐఎఫ్‌టీయూ నాయకులు మున్నా అశోక్, కూసు వెంకన్న, చీమల సోమయ్య, బత్తుల వెంకన్న తదితరులు ఉన్నారు.

సార్వత్రిక సమ్మెలో రవాణా కార్మికులు పాల్గొనాలి

తిరుమలగిరి(తుంగతుర్తి): ఈ నెల 9న జరిగే సమ్మెలో రవాణా రంగంలో పని చేస్తున్న కార్మికులందరూ పాల్గొనాలని జిల్లా కార్యదర్శి యం.రాంబాబు పిలుపునిచ్చారు. ఆదివారం తిరుమలగిరిలో సమ్మె కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వజ్జె సైదయ్య, జి.యం.పి.యస్. జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మొహర్రం

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని కొమ్మాల, కుంచమర్తి, జాజిరెడ్డిగూడెం తదితర గ్రామాల్లో ఆదివారం మొహర్రంను హిందూ, ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. సవార్లను ఆయా గ్రామాల్లో ఊరేగించి సమీపంలోని చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో సవార్లకు నీళ్లు ఆరబోసి దట్టీలు, కుడుకలు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. కుంచమర్తిలో మాజీ ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ మొక్కులు చెల్లించుకున్నారు.

పెన్‌పహాడ్ మండలంలో

పెన్‌పహాడ్: పెన్‌పహాడ్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అనంతారం, సింగారెడ్డిపాలెం, దూపహాడ్, గూడెపుకుంట తండాల్లో మొహర్రంను కుల మతాలకతీతంగా ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రధాన వీధుల గుండా పీర్లను ఊరేగించారు. అనంతరం పీర్లకు భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.



కొమ్మాలలో సవార్ల ఊరేగింపు

సూర్యక్షేత్రంలో వైభవంగా సౌరహోమం

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురంలోని అఖండజ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంలో భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఉషాపద్మిని ఛాయా సమేత సూర్యనారాయణస్వామిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు జరిపించారు. అనంతరం యజ్ఞశాలలో మహాసౌర హోమాన్ని నిర్వహించారు. ఈ పూజల్లో కాకులారపు రజిత, గణపురం నరేష్, కర్నాటి నాగేశ్వర్ రావు, కె. సత్యనారాయణ, యాదగిరి, మణికంఠ, గిరి, లక్ష్మయ్య, ఇంద్రారెడ్డి, జైపాల్‌రెడ్డి, అర్చకులు భీంపాండే, మోనూపాండే, భక్తులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న భక్తులు